


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

8 to 14 మే 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 14 | పేజీలు :6


# విద్యా వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులు

## రాష్ట్ర యువత ఉపాధి అవకాశాలు కల్పించాలి
## అదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష
## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మే :** విద్యావ్యవస్థలో చారిత్రాత్మక మార్పులు తీసుకు రావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మే 14న ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర యువత ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. నూతన సాంకేతికతలపై యువత అవగాహన పొందాలన్నారు. ప్రతీ వ్యక్తి తనలోని అంతర్గత శక్తిని మేల్కొల్పాలన్నారు. భవిష్యత్తులో స్వల్పకాలికి డిజిటల్ శిక్షణ తరగతులు వస్తాయన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యా లను నిరంతరం పెంపొందించుకో వాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విజయసూత్రాలను తెలుసుకోవాల న్నారు. జ్ఞానానికి నైపుణ్యం జోడించాలని దీనికి అవసరమైన ప్రేరణ అధ్యాపకులు అందించాల న్నారు. అభ్యసన విధానం, మార్పును ఆకలింపు చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్లేస్‌మెంట్స్ సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. విలువలతో కూడిన అభ్యసన విధానం, నిబద్ధత భారతీయ విద్యార్థులకు సంపదగా నిలుస్తాయ న్నారు. కార్యక్రమంలో భాగంగా ఆచార్య ఆర్.విజయశాంతి స్మారక పురస్కారాన్ని ప్రతిభచూపిన విద్యార్థికి ప్రధానంచేశారు. విభాగ జర్నల్‌ను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇంచార్జి విభాగాధిపతి ఆచార్య కె.రమాసుధ, ఆచార్య శివ క్రిష్ణారావు, ఆచార్య భాస్కర రెడ్డి, ఆచార్య శ్రీను నాయక్, ఆచార్య నాయక్, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే మేటి మన ఆంధ్రా యూనివర్సిటీ

వివరాలు 3వ పేజీలో




# ఏయూకు డిఎస్‌టి రు.5 కోట్లు మంజూరు



వివరాలు 5వ పేజీలో

# జ్ఞానంతో సమాజ అభ్యున్నతికి పాటుపడండి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పొంది న జ్ఞానంతో సమాజ అభ్యున్న తికి పాటు పడాలని రక్షణ రంగ ఉద్యోగు లకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. గురువారం ఉదయం ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా ఇన స్ట్రక్టర్ పిఆర్‌సి కోర్సు ముగింపు కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ యోగాలో పొందిన నూతన జ్ఞానాన్ని నిత్య జీవితంలో ఉపయోగించడం ఎంతో అవసరమన్నా రు. త్వరలో ఆన్‌లైన్‌లో ఎం.ఏ యోగా కోర్సును ప్రారంభిస్తా మన్నారు. ప్రతీ వ్యక్తి నిత్యం తన జీవి తంలో నూతన ప్రమాణాలను ఏర్పర చుకుంటూ, వాటి ని సాధించే దిశగా పనిచేయాలని సూచించారు. యోగాను శాస్త్రంగా అధ్యయనం చేయడం జరుగు తోందన్నారు. మానసిక ఒత్తిడిని నియం త్రించడానికి, ఆనందాన్ని ఇవ్వడానికి యోగా ఒక సాధనంగా నిలుస్తుందన్నా రు. యోగా సర్టిఫికేట్ కోర్సును పూరి చేసుకున్న వారికి సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. సెంటర్ డిఫెన్స్ స్టడీస్ సంచా లకులు ఆచార్య కె.నిరంజన్ మాట్లాడు తూ శరీరాన్ని, మనస్సుకి మధ్య అనుసం ధానం కలిగించడానికి యోగా ఒక సాధనంగా నిలుస్తుంద న్నారు. ఏయూ యోగా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్. ఆర్.యు భాను కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన జీవనా నికి, ఆనంద తత్వాన్ని అందించడం యోగాతో సాధ్య పడు తుందన్నారు. కార్యక్రమంలో అష్టాంగ యోగా సంస్థ నిర్వాహకులు గురునాథ్, ఏయూ డిఫెన్స్ స్టడీస్ సమన్వయకర్త డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచంలోనే మేటి

● బాధ్యతను పంచుకున్న వారిపై అనవసర ఆరోపణలు తగదు ● అపార అనుభవం కలిగిన వారికి గౌరవ ఆచార్యులుగా అవకాశం ● విశ్వవిద్యాలయ ప్రతిష్టకు భంగం కలిగించే వార్తలు మానుకోవాలి

# మన ఆంధ్రాయూనివర్సిటీ





విశ్వ విద్యాలయంలో అమలు చేసే నిర్ణయాలు పాలక మండలి సభ్యులతో చర్చించి వారి అనుమతి, ఆమోదంతో అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇటువంటి గౌరవ పాలక మండలి, వర్సిటీ పాలకుల నిర్ణయాలను తప్పుపడుతూ వార్త కథనాలు ప్రచురించడం తగదన్నారు. ఇటువంటి వార్తలు పునరావృతం కాకుండా చూడాలని, వాస్తవాలు గుర్తెరిగి పత్రికా యాజమాన్యాలు వార్తలను ప్రచురించాలని కోరుతున్నామన్నారు. వార్తలు ప్రచురించేటప్పుడు యూనివర్సిటీ అధికారులను సంప్రదించి వాస్తవాలు తెలుసుకొని ప్రచురణ చేయాలి.

ఆచార్య ఎన్.ఏ.డి పాల్



ఆంధ్ర విశ్వ విద్యాలయంలో సుదీర్ఘ మైన అనుభవం ఉండి ఆచార్యులు పదవీ విరమణ చేసిన వారికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వర్సిటీలో మరళా నియామకం చేసి, సేవలందించే విధంగా చర్యలు తీసుకోవడం హర్షనీయం వర్సిటీ అభివృద్ధికి సీనియర్ ప్రొఫెసర్ల సేవలు ఎంతో అవసరమన్నారు. ఉచితంగా సీనియర్ ప్రొఫెసర్లు పాఠాల బోధనతో పాటు, పరిశోధనకు ఎంతో సహకారం అందిస్తున్నారు. వర్సిటీ నాక్ గ్రేడింగ్‌కు ర్యాంకింగ్‌కు తోడ్పాటుకు సీనియర్ ప్రొఫెసర్లు ఎంతో కీలకమన్నారు. ప్రస్తుతం వర్సిటీలో విద్యార్థులకు బోధించేందుకు తగినంత మంది ఆచార్యులు లేరు.

–ఆచార్య కె. పరమేశ్వరరావు



ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్నది. అటువంటి సంస్థలో పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. నేను పదవీ విరమణ చేసినప్పటికీ వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాదరెడ్డి సముచిత స్థానం కల్పించి వర్సిటీ సేవలందించే అవకాశం కల్పించారు. వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాదరెడ్డి గారు మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తున్నారనడానిక ఇదే ఉదాహరణ. రాబోయే నాక్‌లో మంచి గ్రేడింగ్ వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం. అకడమిక్‌లో బోధనకు పరిశోధనలకు ప్రాముఖ్యత ఎప్పుడు ఇస్తున్నాం. అలాగే సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు అవగాహనకల్పిస్తున్నాం.

ఆచార్య టి. శోభశ్రీ

**ఏయూ న్యూస్, మే :** అపార బోధన, పరిశోధన అనుభవం కలిగి, పదవీ విరమణ చేసిన ఆచార్యులను గౌరవ ఆచార్యులుగా విశ్వవిద్యాల యంలో నియమించడాన్ని తప్పుడపడుతూ కొన్ని పత్రికల్లో వార్తలు రావడాన్ని ఏయూ హెచ్‌ఆర్‌ఢిసి సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ ఖండించారు. విశ్వవిద్యాలయాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వీరంతా భాగమై తమ అపార అనుభవాన్ని ఉపయోగించి, బోధన, పరిశోధనల్లో చురుకైన భూమిక పోషిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. విశ్వ విద్యాలయం భారాన్ని తమ భుజాలపై వేసుకుని తమఒంతు బాధ్యతగా వర్సిటీ ప్రగతిలో పునరంకితం అవుతున్న గౌరవ పదమైన బాధ్యతల్లో ఉన్నవారిపై అనుచిత వ్యాఖ్యలు, వార్తలు ప్రచురించడం బాధిస్తోం దన్నారు.

ఏయూలో గత కొన్ని సంవత్సరాలుగా పదవీ విరమణలు పెరిగిపోవడంతో ప్రస్తుతం కేవలం స్వల్ప సంఖ్యలో బోధన ఉన్నారన్నారు. దీనిని అధిగమిస్తూ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లు దెబ్బతినకుండా, వర్సిటీ ప్రగతి కుంటుపడకుండా విశ్రాంత ఆచార్యుల సేవలను విశ్వవిద్యాలయంలో వినియోగించడం జరుగుతోందన్నారు. అత్యధిక శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలకు చెందిన పేద, దిగువ మధ్యతరగతి, వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఏయూలో ఉన్నత విద్యను పొందడానికి రావ డం జరుగుతోందని వారి భవిష్యత్తు అంధకారంలో వెళ్లకూడదనే సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయాలలో ఇది ఒకటన్నారు. విద్యార్థులకు నష్టం కలగకుండా బోధన సక్రమంగా జరపడానికి, విద్యార్థు లను సమున్నతంగా తీర్చిదిద్దడానికి గౌరవ ఆచార్యులను తాత్కాలిక ప్రాతిపదికన నియమించడం, సేవలు పొందడం జరుగుతోందన్నారు. దీనిని తప్పుపట్టడం, ప్రత్యేకించి ఆంధ్రవిశ్వ విద్యాలయ ప్రతిష్టకు భంగపరచే విధం గా వార్తలు ప్రచురించడం సరికాద న్నారు. కొంత మంది స్వచ్ఛందంగా విశ్వవిద్యా లయానికి తమ సేవలు అందించడానికి ముందుకు వచ్చారని, వారి అపార అనుభవం, నిపుణత, విద్యార్థులలో వారికున్న ఆదరణ, నిబద్ధత వంటి అంశాలను పరిగణలోనికి తీసుకుని గౌరవ ఆచార్యులుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రతిభ కలిగిన బీసీ,ఎస్సీ, ఇతర వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన వారికి ప్రోత్సహిస్తూ గౌరవ ఆచార్యులుగా అవకాశం కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి శతశాతం ఆచ రణలో చూపడం జరుగుతోందన్నారు. దీనిని చూసి ఓర్వలేక అట్టడుగు వర్గాల అభ్యు న్నతికి అవరోధాలు కల్పించే విధం గా వార్త కథనాలు ప్రచురించడం వివక్షతను చూపుతున్న ట్లుగా స్పష్టమవుతోందని, ఇది ఎంత మాత్రం భావ్యం కాదన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులు సీనియర్ ప్రొఫెసర్లను గౌరవించి, సముచిత స్థానం కల్పించడం హర్షనీయమని డాక్టర్ షారోన్ రాజు అన్నారు. ఐఏఎస్‌ఇ ప్రిన్సిపాల్‌గా ఆచార్య టి. శోభశ్రీని నియమించడానికి తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. పరిపాలన దక్షత కలిగిన వారికి బాధ్యతలు అప్పగించడం సరైన నిర్ణయమేనన్నారు.



ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రగతిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, పదవీ విరమణ పొందిన తరువాత వర్సిటీకి సేవలందించే విధంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయం. న్యాక్ గ్రేడింగ్, ర్యాకింగ్ రావాలంటే సమృద్ధిగా విభాగాల్లో ఆచార్యులు ఉండాలని ఈ నేపథ్యంలో మాకు అవకాశం కల్పించడం వలన వర్సిటీకి సేవలందిస్తున్నాం. అలాగే కొన్ని దినపత్రికల్లో వర్సిటీపై వస్తున్న కథనాలను ఖండిస్తున్నాం. విశ్వ విద్యాలయం అధికారులు తమను గౌరవించి సముచిత స్థానం కల్పిస్తున్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో సేవలందిస్తున్నాం. వర్సిటీ యాజమాన్యానికి పూర్తి స్థాయిలో సహకరిస్తాం.

ఆచార్య ఓఎస్‌ఆర్‌యూ భాను కుమార్



ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగాధిపతిగా డీన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాం. వర్సిటీ ప్రగతి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని దార్శిక నిర్ణయాలు తీసుకొని వర్సిటీ అధికారులు అమలు చేస్తున్నందుకు అభినందనలు. కొన్ని పత్రికల్లో నిరాధారమైన వార్తలు రాసి వర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. ఎటువంటి వార్తలు ప్రచురించినా అధికారుల వెర్షన్ తీసుకొని వాస్తవ విషయాలు ప్రచురిస్తే ఆ పత్రికకు కూడా మంచి పేరు వస్తుంది. ఊహాజనిత వార్తలను తామంతా ఖండిస్తున్నాం. వర్సిటీలోప్రస్తుతం న్యాక్ గ్రేడింగ్ కోసం అధికారులు అహర్నిషలు కృషి చేస్తున్నారు. వారికి సహకరించాలి.

– డాక్టర్ టి. షారోన్ రాజు





# మూర్తీభవించిన ప్రతిభకు దర్పణం శిల్పకళ

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వ విద్యాలయం చిత్రకళా విభాగం బిఎఫ్ఏ, ఎంఎఫ్ఏ చివరి సెమిష్టర్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రస్ఫుటం చేస్తూ తీర్చిదిద్దిన కళారూపాల ప్రదర్శన మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం చిత్రకళా ప్రదర్శన ఆద్యంతం తిలకించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఒక్కో కళా రూపాన్ని తీర్చిదిద్దడానికి కారణమైన ఆలోచన, వారి భావాలను, దానివెనుక వారి కష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. మనసును కదిలించే లోతైన భావాలతో తీర్చిదిద్దిన చిత్రాలు, శిల్పాలు



అమితంగా ఆకట్టుకున్నాయి. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ విద్యార్థులు పరిపూర్ణ పరిణితితో అత్యుత్తమ ప్రతిభతో కళారూపాలను మలచిన విధానం ప్రశంసనీయ మన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు విశ్వవిద్యాలయంలో నేర్చుకున్న అంశా లకు వాస్తవిక రూపం కల్పస్తూ ప్రదర్శన ఏర్పాటు చేసారన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, విభాగాధిపతి డి.సింహాచలం, విభాగ విశ్రాంత ఆచార్యులు, పరిశోధ కులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగుతుంది.





### ఏయూ ఫైన్ ఆర్ట్స్ విభాగం ప్రతిష్టాత్మకమైనది



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ ఎంతో ప్రతిష్టాత్మకమైనది. దేశంలోనే పేరు పొందిన విభాగంగా గుర్తింపు పొందింది. బి.ఎఫ్.ఎ, ఎం.ఎఫ్.ఎ చదువుతున్న 25 మంది విద్యార్థులు డ్రాయింగ్, పెయింటింగ్, ప్రింట్ స్కల్ప్చర్స్, ఇన్స్యుప్లేషన్,135కి పైగా ఖలాకండాలు తయారు చేసి ఈ ప్రదర్శనలో ఉంచారు. 3 రోజులపాటు జరిగే ఈ ప్రదర్శనను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పాల్గొని ప్రదర్శన తిలకించి, విద్యార్థులను అభినందించారు. విద్యా సాంప్రదాయాల్లో లలిత కళ ప్రధానంగా సౌందర్యం, సృజనాత్మక వ్యక్తీకరణ కోసం అభివృద్ధి చేయబడింది.

– డాక్టర్ డి. సింహాచలం, ఫైన్ ఆర్ట్స్ విభాగం హెడ్.

### సృజనాత్మకత, సౌందర్యం కోసం రూపుదిద్దుకున్నదే కళ



ఆంధ్ర విశ్వవిద్లాయం ఫైన్ ఆర్ట్స్‌లో నాలుగేళ్ల డిగ్రీ, రెండేళ్ల పి.జి. కోర్సులు నిర్వహిస్తున్నాం. ప్రవీణ్ అనే విద్యార్థి పర్యావరణ పరిరక్షణ కాన్సెప్ట్‌తో పలు కళా ఖండాలను తయారు చేశారు. రైతు కుటుంబం నుండి వచ్చిన ఈ విద్యార్థి తన ఊహాతో తయారు చేసిన కొబ్బరి బొండాలు, అరటి గెలలు, అరటి ఆకును తింటున్న కీటకాలు ఇలా పలు కళా ఖండాలు అసలు వాటితో పోటీపడ్డాయి. అలాగే ఆది మానవులు, వివిధ జంతువులు, పిల్లలు, పిచుకలు, తదితర పక్షుల నమూనాలను లోహపు వస్తువులతో తయారు చేశారు. ఈ ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. కంటికి కనిపించని పక్షులు సైతం ఇక్కడ ప్రదర్శనలో ఉంచారు. వాటి గురించి ప్రదర్శన తిలకించేందుకు వచ్చిన విద్యార్థులకు వివరాలు తెలియజేశారు.

–శ్రీనివాస్ మండ, శిల్పకళా విభాగం ఫ్యాకల్టీ

### కాదేదీ కళలకు అనర్హం...!



ఆంధ్ర విశ్వ విద్యాలయం ఫైన్ ఆర్ట్స్‌లో డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్నాను. మాకు ప్రదర్శన ఏర్పాటు చేయాలని విభాగం హెడ్ సింహాచలం, ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో నేను పలు కళాఖండాలు తయారు చేశాను. ఫైబర్ గ్లాస్, ఐరన్ స్క్రాప్, కాటన్ రోప్, తదితర సామగ్రితో కలా ఖండాలు ఆచరణాత్మక పనితీరుతో తయారు చేసి, ప్రదర్శనలో ఉంచాం. మా కళా ఖండాలను, వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, గారు రెక్టార్ సమత మేడం తిలకించి మమ్మల్ని అభినందించడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది.

–జి. సాయిజగదీష్, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థి



### ఫేకల్టీ ప్రోత్సాహంతో అద్భుత కళాఖండాలు తయారు



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిగ్రీ ఫైన్ ఆర్ట్స్ చదువుతున్నాను. నాకు విభాగం ఆచార్యులు ఈ నాలుగేళ్లలో పలు కళాఖండాలు తయారు చేయడంలో మంచి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో భాగంగా నేను ఫైనల్ ఇయర్ పూర్తి చేస్తున్నాను. ఈ నేపథ్యంలో ప్రదర్శనకు సంబంధించి, ఫిషర్‌మేన్, ట్రజర్‌పై కళా ఖండాలను తయారు చేశాను. ఎకరిలిక్ ఆన్ కాన్వాయ్స్‌తో తయారు చేశాను. సముద్ర జీవులైన తాబేళ్లు, చేపలు తదితర జీవుల నమూనాలను తయారు చేశాను. అలాగే చిత్రపటాలను కూడా తయారు చేసి, ప్రదర్శనలో ఉంచాము.

– కరుణాదేవి, ఫైన్‌ఆర్ట్స్, డిగ్రీ విద్యార్థి

# ఏయూకు డిఎస్‌టి రు.5 కోట్లు మంజూరు

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయానికి భారత శాస్త్ర సాంకేతిక విభాగం(డిఎస్‌టి) భారీ తోడ్పాటును అందించనుంది. వర్సిటీలో ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్(ఐ–టిబిఐ) ఏర్పాటుకు రూ 5 కోట్లు నిధులను అందించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు బుధవారం ఏయూ అధికారులకు చేరాయి. నేషనల్ ఎక్స్‌పర్ట్ అడ్వయిజరీ కమిటీ(ఎన్ఇఏసి) సూచనలతో నిధి పథకంలో దీనిని మంజూరు చేస్తూ డిఎస్‌టి అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే దిశగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో మౌళిక వసతుల కల్పన, స్టార్టప్స్‌ను ప్రోత్సహించడానికి ఇవి ఎంతగానో ఉపయుక్తంగా నిలవనున్నాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రూ 5 కోట్లు నిధులను డిఎస్‌టి మంజూరు చేయడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏయూలో ఇంక్యుబేషన్, స్టార్టప్ విధానాలను మరింత వేగవంతం చేయడానికి ఎక్కువ మంది యువతకు ఆవిష్కర్తలుగా, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా నిలపడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. డిఎస్‌టి అందిస్తున్న సహకారం ఏయూకు మరింత ప్రోత్సాహాన్ని, తోడ్పాటును అందిస్తుందన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు పాల్గొన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



# ఆకట్టుకున్న లఘునాటిక, నృత్య రూపకం

**ఏయూ న్యూస్, మే :** యునిసెఫ్ సౌజన్యంతో ఆంధ్రా యూనివర్సిటీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ న్యాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం రెండవ విడత ఐదవ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వైఎంసీఏ బీచ్ రోడ్డులో బాల్య వివాహ నిరోధ చట్టం, పౌష్టికాహార ఆవశ్యకతల పై లఘు నాటిక, నృత్య రూపకం, ప్రసంగాల ద్వారా ప్రజలను ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ (ప్రొడక్షన్) బి.విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చట్ట ప్రకారం యువతులకు 21 సంవత్సరాలు దాటిన తరువాత మాత్రమే వివాహం జరిపించాలన్నారు. ఈ విషయాన్ని అందరికీ అర్ధమయ్యే రీతిలో నృత్య రూపంలో ప్రదర్శించడం పట్ల అభినందించారు. యునిసెఫ్ నివేదిక ప్రకారం ప్రపంచం మొత్తం మీద బాల్య వివాహాలు ఇంకా జరుగుతున్నట్లు తెలుపుతుందన్నారు. చిన్న వయసులోనే వివాహాలు జరిపినట్లైతే ఆడపిల్లలు అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. బాల్య వివాహాల వలన పిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోయి అనర్ధాలకు దారితీస్తుందన్నారు. లేత వయసులో వివాహాలు జరగడం వలన పిల్లలు పుట్టడం కష్టంగా ఉండి ప్రసూతి మరణాలు, శిశుమరణాలు అధికంగా సంభవిస్తాయన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.పల్లవి మాట్లాడుతూ పౌష్టికాహారంపై లఘునాటికతో అవగాహన కల్పించడంపై విద్యార్థులను ప్రశంసించారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ విటమిన్‌లు, కాల్షియం, ప్రొటీన్ లోపాల వలన వచ్చేరోగాలు, వాటి వలన కలిగే అనర్ధాలను విపులంగా వివరించారు. ఖనిజ లోపాలు, రక్తహీనత వంటి రోగాలు రాకుండా ఉండాలంటే ఆకు కూరలతో తయారు చేసిన వంటకాలు తినడం వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంధ సేవకులు పాల్గొన్నారు.







# పుస్తక రచనలు ప్రోత్సహించాలి

## రెక్టార్ ప్రొఫెసర్ కె. సమత



**ఏయూ న్యూస్, మే :** పుస్తక రచనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆంధ్రా యూనివర్శిటీ రెక్టార్ ప్రొఫెసర్ కె సమత అన్నారు. యువ ఉపాధ్యాయులు అకడమిక్ సబ్జెక్టులకు బోధన మరి యు అభ్యాస సామగ్రిని అందించడానికి పుస్తక రచనను ప్రోత్సహిం చాలని అన్నారు. సాఫ్ట్ స్కిల్స్ ఫ్యాకల్టీ మరియు లింగ్విస్ట్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ సంయుక్తంగా రచించిన "ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ జర్నలిజం" పుస్తకాన్ని ఆమె అందుకున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ లైబ్రరీకి తన పుస్తకాన్ని అందించినందుకు డాక్టర్ అభిషేక్‌ని అభినందించారు. ప్రజా గ్రంథాలయాలకు సహకరించేందుకు రచయితలు ముందుకు రావాలని ఆమె అన్నారు.

# జాతీయ సమైక్యతా శిబిరానికి ఏయూ విద్యార్థులు




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లు తెలంగాణలో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారు. వీరిని బుధవారం తన కార్యాలయంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరంలో ఏయూ విద్యార్థులు రంజిత్ ఆనంద్, మహేష్, ప్రసన్న కుమారి, నీహారికలు పాల్గొని ఏయూకు ప్రాతినిధ్యం వహిస్తారు. శిబిరానికి ఎంపికైన విద్యార్థులను వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో దగ్గుబాటి రజనికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆధ్రా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో దగుబాటి రజనికి డాక్టరేట్ లభించింది. ఆచార్య పి. రాజేష్ కుమార్ పర్యవేక్షణలో ఆన్ అల్టిమర్ బ్లైండ్ ఇమేజ్ వాటర్‌మార్కింగ్ టెక్నిక్స్ యూజింగ్ డిఫరెంట్ హైబ్రీడ్ ట్రాన్స్‌ఫర్మేషన్ విత్ బయో ఇన్స్‌పైయిర్డ్ ఆల్గారిథమ్స్ అనే అంశంపై ఈమె పరిశోధన చేశారు. ఈ మేరకు ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి డాక్టరేట్ సర్టిఫికేట్ అందజేసి,

## ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో శివానంతమైత్రేయికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆధ్రాయూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో పెదపూడి శివానంతమైత్రేయ్‌కి పీహెచ్‌డీ లభించింది. ఈయన ఆచార్య పి. రాజేష్‌కుమార్ పర్యవేక్షణలో మల్టి పర్పస్ సెమి బ్లైండ్ డ్యుయల్ వాటర్ మార్కింగ్ టెక్నిక్స్ ఫర్ కలర్ ఇమేజెస్ యూజింగ్ హైబ్రీడ్ ట్రాన్స్ ఫార్మర్స్ అండ్ మెటా హ్యూరిస్టిక్స్ అనే అంశంపై ఆచార్య పి.రజేష్ కుమార్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి శివానంత మైత్రేయ్‌కి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## ఇంగ్లీషు విభాగంలో గుంపుల సంజయ్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆధ్రా యూనివర్సిటీలో ఆంగ్ల విభాగంలో గుంపుల సంజయ్‌కు డాక్టరేట్ లభించింది. " సిగ్నిఫికేషన్స్ ఆఫ్ లెర్నర్ సెంటర్డ్ అప్రోచ్ ఏమాంగ్ పాలిటెక్నిక్ స్టూడేంట్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ టు డెవలప్ కమ్యూనికేషన్ స్కిల్స్ " అనే అంశంపై ఆంగ్ల విభాగం ఆచార్యుడు శ్రీ టి. నారాయణ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ పరిశోధన నిమిత్తం చాలా మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలు సేకరించారు. వీరి అభిప్రాయాలు ప్రశ్న జవాబు రూపంలో సేకరించారు. పరిశోధన నిమిత్తం కొన్ని ఆంగ్ల జర్నల్స్‌లో పత్రాలు సమర్పించారు. పీహెచ్‌డీ పొందిన సంజయ్‌కు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ధృవపత్రం అందజేశారు.







# విభాగాలను పరిశీలించిన ఏయూ వీసీ

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం** **ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్ధేశం**

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో స్టాటస్టిక్స్, గణిత శాస్త్ర విభాగాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విభాగా లలో విద్యార్థుల సంఖ్య, మౌళిక వస తులు తదితర అంశాలను విభాగాది ,పతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారు లకు దిశానిర్ధేశం చేశారు. ప్రతీ విభా గంలో విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేకంగా వారికి రెస్ట్ రూమ్, అదనపు టాయిలెట్స్ ఏర్పా టు చేయాలని ఆదేశించారు. విద్యార్థు ల సంఖ్యకు తగినట్టుగా టాయిలెట్స్ సంఖ్యను పెంపుదల చేయాలన్నారు. రెండు వారాలలో పనులు పూర్తిచే యాలని ఇంజనీరింగ్ విభాగ అధికారు లకు స్పష్టం చేశారు. భవనాలపై చెట్లు వాలిపోయి భవనం దెబ్బతింటోందని గుర్తించారు. పారిశుధ్య, బ్యూటిఫికేషన్ విభాగంతో సమన్వం చేసి చెట్లకు ప్రూనింగ్ చేయాలని, భవనాలపై పడుతున్న కొమ్మలను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతులు ఆచార్య బి.మునిస్వామి, నానాజి రావు, టి.షారోన్ రాజు, వజీర్ మహ్మద్, యూనివర్సిటీ ఇంజనీర్ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## రాబర్ట్ ఫ్రాస్ట్ పద్యాలపై అమెరికన్ కార్నర్‌లో ప్రత్యేక కార్యక్రమం




**ఏయూ న్యూస్, మే :** అమెరికన్ లిటరేచర్ నుండి రాబర్ట్ ఫ్రాస్ట్ యొక్క పద్యాలపై అమెరికనస కార్నర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి వి. సుధీర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి సంబంధించిన కవితల నుండి అద్భుతమైన అంతర్దృష్టులను ముందుకు తెచ్చిందన్నారు. ఆంగ్ల విభాగం అధిపతి డాక్టర్ సోల్మన్ బెన్నీ మాట్లాడుతూ సాహిత్యం యొక్క ప్రాముఖ్యతను కూలంకషంగా వివరించారు. సాహిత్యం అనేది భాష యొక్క ఉన్నత రూపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వీడియో - యూత్ 2కె22




**ఏయూ న్యూస్, మే :** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల సెలబ్రేటరీ ఫెస్ట్ నిర్వహించారు. ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మే 12న గౌరవ అతిథి ప్రొఫెసర్ కె. రామ సుధ, ఏయూ



కంప్యూటర్ సెంటర్ డైరెక్టర్, గౌరవ ముఖ్య అతిథి, ఏయూ సీఈడబ్ల్యూ ప్రిన్సిపాల్, డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొ.ఎస్.కె.భట్టి సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ప్రొఫెసర్ ఎన్.ప్రేమ కుమార్, ఫ్యాకల్టీ, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు. హార్డ్‌వేర్ ఎక్స్‌పో, ఫ్లాష్ మాబ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో రెండు రోజుల కార్యక్రమంలో మెజారిటీ ముఖ్యాంశాలుగా ఏర్పాటు చేశారు. ఈ మెలాంజ్ విద్యార్థుల సృజనాత్మకత మరియు ఉత్సాహాన్ని చిత్రించడానికి వేదికగా నిలిచింది.

# యోగా నిత్య జీవనంలో భాగం కావాలి













**ఏయూ న్యూస్, మే :** యోగ సాధన నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ యోగా విలేజ్‌లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా మహోత్సవ్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు యోగా ఒక ఉపకరణంగా నిలుస్తుందన్నారు. మనోశక్తి కారకంగా, అలౌకిక ఆనంద దాయినిగా యోగా నిలుస్తుదన్నారు. ఆరోగ్య భారతావని యోగ సాధనతోనే సాధ్యపడుతుం దన్నారు. శారీరక వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించడం ఎంతో అవసరమన్నారు. యువత తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. మీ భవితకు మీరే నిర్ధేశకులనే విషయం

**ఏయూ రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్**



మరువరాదన్నారు.
యోగా విభాగాదిపతి ఆచార్య కె.రమేష్ బాబు వేద సంపదగా యోగా నిలుస్తుందని, శరీరం మనస్సుపై నియంత్రణ కలిగించే శక్తి యోగాకు ఉందన్నారు. యోగా సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భాను కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ యోగా విశిష్టతను నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించారన్నారు. యువత యోగాను సాధన చేస్తూ భవిష్యత్ తరాలకు చేరువ చేయాల్సిన బాధ్యతను స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో యోగా విభాగం సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు,. విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించి, ప్రాథమిక శిక్షణ అందించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422